
# మీ జాబులు - మా జవాబులు




**ప్రొఫెసర్. వి.వి. రామనాథం, న్యూయార్క్.**

**జా.** రఘు గారు వ్రాసిన "హే కృష్ణా! ఆమెన్" కవిత చాలా బాగుంది. ఆలోచన బాగుంది. ఈ విషయములో ఓ చిన్న సలహా. ఈ కవితలోని పోలికలతో పాటుగా వారి నిర్వాణం కూడా ఒకే రకంగా జరిగింది. "తెలివిలేని సూది పోటుకు మృతి చెందినదొకరు. తెలియక వేసిన ఈటెకు చనియెనది వేరొకరు" అంటే బాగుండేదేమో!

**జ.** రచయితకు తెలియజేయడమైనది. ధన్యవాదములు.

**జా.** 'సంఘమిత్ర' పత్రిక విషయసూచికలో పుట సంఖ్య కూడా ముద్రించిన ఎంతో మెరుగ్గా ఉంటుంది.

**జ.** Online పత్రికకి Page numbers తో సంబంధం లేదు. కాని పుస్తక రూపంలో ముద్రిస్తే Page numbers కూడా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాం.

**జా.** 'సంఘమిత్ర' పత్రికలోని వివిధ అంశాలు వ్రాస్తున్న రచయితల పేర్లు తెలియ జేస్తే బాగుంటుంది.

**జ.** ఈసారి నుండి రచయితల పేర్లు తెలియజేస్తున్నాం. మీరు ఇప్పటికే గమనించి ఉంటారు.

**మాచిరాజు లక్ష్మీ గంగా భవాని, విశాఖపట్టణము.**

**జా.** 'సంఘమిత్ర' లో శీర్షికలు చదువుతుంటే, దీని వెనుక సంపాదక వర్గం కృషి ఎంత ఉందో స్పష్టంగా తెలుస్తుంది. మీ కృషి అభినందనీయం.

**జ.** ధన్యవాదములు. ఈ పత్రిక నలుగురికి మోదము కూర్చినా, మేము చేసిన శ్రమ సార్థకమైనట్లు భావిస్తాము.

**యేలూరి పద్మనాభరావు మరియు లలిత, స్టీల్ ప్లాంట్, విశాఖపట్టణము.**

**జా.** 'సంఘమిత్ర' పత్రికను వెలువరించడము ద్వారా చాలా మంచి పని తలపెట్టారు. ఈ పత్రిక అందరి మన్ననలను పొందాలని, మన సంస్కృతి, సంప్రదాయములు, అలాగే మన పండుగల గురించి భావి తరములు మరచిపోకుండా ఉండేందుకు మీరుచేస్తున్న కృషికి అభినందనలు తెలియజేస్తున్నాము.

**జ.** మా బాధ్యతను గుర్తు చేస్తూ, మా ప్రయత్నాన్ని ప్రోత్సహిస్తున్నందుకు మీకు మా నమస్సులు.

**పి. వి. రవికుమార్, డెట్రాయిట్, మిచిగన్.**

**జా.** ఉగాది సంచికలో ఉగాది ప్రత్యేకత గురించి చక్కగా తెలియజేసారు. రాశులగురించి, నక్షత్రముల గురించి చాలా వివరముగా తెలియజేసారు.

**జ.** రచయితకు మీ అభిప్రాయము తెలియజేసాము. ముందు ముందు ఇలాంటి మరికొన్ని అంశాలను అందించే ప్రయత్నం చేస్తాం. ధన్యవాదములు.

**ప్రొఫెసర్. వి. వి. రామనాధం, న్యూయార్క్; సరళ మామిడిపల్లి, సిన్సినాటి, ఒహాయో;**

**జా.** సమాధానములు 3 నెలల తరువాత ప్రచురిస్తున్నారు. అంతవరకు వేచి ఉండడం కష్టం. ప్రత్యామ్నాయం ఏదైనా ఉంటే బాగుంటుంది.

**జ.** దీని గురించి ఆలోచిస్తున్నాం. Interactive పద్ధతిలో చెయ్యడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అన్నీ సమాధానములు సరిగా వ్రాసి పంపించిన విజేతలకు (మరీ ఎక్కువ మంది విజేతలుంటే వారిలో ఇద్దరికి) బహుమతిని ఇచ్చేందుకు కొంత మంది మిత్రులు ఉత్సాహము చూపిస్తున్నారు. త్వరలో ఆ వివరములు తెలియజేస్తాము.

**ప్రొఫెసర్. కె. రామచంద్రరావు, ఐ. ఐ. టి., ఢిల్లీ.**

**జా.** Its indeed an outstanding effort. Thanks a lot for creating such a good telugu magazine. The site really looks impressive.

**జ.** Thank you for your interest.

**నేతి సోమశేఖర్, కోయంబత్తూర్.**

**జా.** Samghamitra is very good and interesting! keep it up..

**జ.** Thank you for your support.

**పాత సామెత** : అదునెరిగి సేద్యం - పదునెరిగి పైరు.

**కొత్త సామెత**: (ఇల్లాలి) మనసెరిగి హాస్యం - బుద్ధి ఎరిగి నాట్యం.

**పాత సామెత** : అడుసు తొక్కనేల? కాలు కడుగనేల?

**కొత్త సామెత** : పరుల విషయాలలో అనవసర జోక్యం కలుగజేసుకోనేల? తదుపరి చింతింపనేల?

(ఇరాక్ విషయములో అమెరికా జోక్యం).

**పాత సామెత** : చెప్పేవి శ్రీరంగనీతులు - దూరేవి దొమ్మరి గుడిసెలు.

**కొత్త సామెత** : ఎదుటి వారికే నీతి బోధ - మనకెందుకులే ఆ సొద.

(పాకిస్తాన్ తో యుద్ధం భారత్‌కు వద్దు. ఇరాక్ తో యుద్ధం మాత్రం తప్పదు).

**- వాసంతి మాఘుపు.**